పెండింగ్ కేసులు లేకుండా చూడాలి

● ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

పోలీస్ స్టేషన్లకు సాంకేతిక సాధనాలను అందజేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట టౌన్, మార్చి 5: పోలీస్ స్టేషన్లలో కేసులు, ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా చూడాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అధికారుల నెలవారీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళల సంబంధిత ఫిర్యాదులు, కేసులపై త్వరితగతిన స్పందించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, నేరాల నివారణ కోసం జిల్లావ్యాప్తంగా కార్డన్ సెర్చ్‌లు, తనిఖీలు, పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనుమానితుల కదలికలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని, కోర్టు అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

సాంకేతిక సాధనాలు అందించిన ఎస్పీ..

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు కొత్త కంప్యూటర్లు, ట్యాబ్‌లతో పాటు ఇతర సాంకేతికత సామగ్రిని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం అందజేశారు. వేగవంతమైన సేవలు అందించడంలో భాగంగా డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన సామగ్రిని ఆయా స్టేషన్ల ఎస్ఐలకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, జనార్ధన్‌రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మట్టయ్య, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సీఐలు రాజశేఖర్, రజితారెడ్డి, రాము, రామకృష్ణారెడ్డి, శ్రీను, రఘువీర్‌రెడ్డి, చరమంద రాజు, లక్ష్మీనారాయణ, ఎస్ఐలు, డీసీఆర్‌బీ సిబ్బంది, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్..

సువెన్ ఫార్మా కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ గల 420 మంది విద్యార్థులకు బుధవారం ఎస్పీ చేతులమీదుగా స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్ రావు, సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేశ్‌బాబు, సువెన్ సీనియర్ మేనేజర్ వెంకటరమణ, పీఆర్‌ఓ సైదులు, అక్షర ఫౌండేషన్ చైర్మన్ శృతి రాంకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

వెల్లటూరును సందర్శించిన పురావస్తు శాఖ అధికారులు

స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

మేళ్లచెర్వు, మార్చి 5: మండలంలోని వెల్లటూరు పునరావాస కేంద్రాన్ని పురావస్తు శాఖ అధికారులు మల్లేశ్, కృష్ణచైతన్య బుధవారం సందర్శించారు. పులిచింతల ముంపు గ్రామమైన పాత వెల్లటూరులోని పురాతన పాపవినాశన, చెన్నకేశవస్వామి ఆలయాలను యథాతదంగా పునరావాస కేంద్రంలో నిర్మిస్తామని గతంలో అధికారులు హామీ ఇవ్వగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఈ అంశం గత 13 ఏళ్లుగా పరిష్కారం కాలేదు. ఇటీవల ఈ విషయాన్ని స్థానికులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. ఈ మేరకు అధికారులు గ్రామాన్ని సందర్శించారు. త్వరలో టెండర్లు పిలిచి 3,4 నెలల్లో ఆలయాల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మఠంపల్లి, మార్చి 5: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని బక్కమంతులగూడెం గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన నందిగామ నరేందర్ (20) మంగళవారం రాత్రి బైక్‌పై మఠంపల్లి నుంచి గోపాలపురం వెళ్తుండగా బక్కమంతులగూడెం గ్రామ శివారులోకి రాగానే లారీ, బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నరేందర్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాబు తెలిపారు.

భార్య కేసు పెట్టిందని భర్త ఆత్మహత్యాయత్నం

కోదాడ రూరల్, మార్చి 5: భార్య కేసు పెట్టడంతో అవమానంగా భావించిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కాసర్ల సత్యనారాయణకు కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురానికి చెందిన మాధవితో వివాహం జరిగింది. కాగా, సత్యనారాయణ రోజూ తాగి వస్తున్నాడని మాధవి గత కొన్నిరోజులుగా పుట్టింట్లో ఉంటోంది. దాంతో సత్యనారాయణ మంగళవారం శ్రీరంగాపురం వెళ్లి గొడవ చేయడంతో మాధవి కేసు పెట్టింది. ఇది అవమానంగా భావించిన సత్యనారాయణ బుధవారం గడ్డిమందు తాగి కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తాను ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు తొలుత కోదాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

గరిడేపల్లి, మార్చి 5: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై, షీ టీమ్స్‌పై పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థినులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ శైలజ, పోలీస్ సిబ్బంది రఫీయాబేగం, నగేశ్, ప్రశాంత్, గోపి, రాము, అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి'

కోదాడ టౌన్, మార్చి 5: విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్‌నాథ్ అన్నారు. బుధవారం స్థానిక కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో అమృత రామానుజరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్' అనే అంశంపై ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి శేషప్రసాద్ అధ్యక్షతన విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఏఐ లక్షల ఉద్యోగాలు సృష్టిస్తుందని, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారికి భవిష్యత్తులో ఎలాంటి ఢోకా ఉండదన్నారు. సెమినార్‌లో కళాశాల డైరెక్టర్ నాగార్జున, ప్రిన్సిపాల్ గాంధీ, ట్రస్ట్ సభ్యులు కొండపల్లి శారదప్రసాద్, శ్రీ వాత్సవ్, శ్రీకర్, న్యాయవాది యశ్వంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఇండియన్ పాస్‌పోర్టు పోయినది
సప్పిడి అరుణ్ కుమార్ రెడ్డి, S/o. సైదిరెడ్డి ఓరిజినల్ పాస్‌పోర్టు నెం. L313747 గల పాస్ పోర్టు ఇంటి నుండి బైక్ పై మిర్యాలగూడకి వెళుతుండగా నేరేడు చర్ల మండలంలో పోయినది. దొరికినవారు సంప్రదించండి.
సెల్ : 9515737421

CHANGE OF NAME
MABBU NAGARAJU, R/o.1-8-64/1/7, Church compound suryapet-508213, TELANGANA. On behalf of my minor daughter Mabbu Sarayu raj (old name) wrongly entered in her adhaar card is changed as MABBU MONA HAYATHI (new name) Should be considered in all recordes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లేఖలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు (ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్) చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సర్వేపల్లి, మం॥ సల్లగూండ.
సల్లగూండ : 9182777626 | సల్లగూండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుకట్ల : 9182777638

చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నూతనకల్‌లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, మార్చి 5: ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాల్లోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని, ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కొందరు రైతులు కాల్వల వెంట మోటార్లతో నీటిని వృథా చేస్తున్నారని, అటువంటి వాటిని పరిశీలించి అరికట్టాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా కరెంట్ వాడుకుంటే అరికట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఈ శివధర్మతేజ, డీఏఓ శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కూలీలకు వసతి కల్పించాలి..

మద్దిరాల: ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులు ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తుండగా పరీక్ష పత్రాలను పరిశీలించి వారి పలు సలహాలు ఇచ్చారు. అనంతరం రైతు మిత్ర ఆగ్రోస్‌లో యూరియా బస్తా ఎంతకు అమ్ముతున్నారని స్థానిక రైతు వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. అధిక ధరకు అమ్ముతున్నారని గుర్తించి స్టాక్‌ను పరిశీలించారు. స్టాక్‌లో తేడా ఉండడంతో రైతుమిత్ర ఆగ్రోస్ ఎరువుల షాప్ సీజ్ చేయాలని వ్యవసాయ అధికారి అనీషా రూహిని ఆదేశించారు. కుక్కడం గ్రామంలో పౌల్ట్రీ ఫాం, పశువుల పాక నిర్మాణాలను పరిశీలించారు. ముకుందాపురంలో హార్టికల్చర్ ద్వారా సాగుచేస్తున్న 8 ఎకరాల మామిడి తోటను పరిశీలించారు. మండల ప్రత్యేకాధికారి నాగయ్య, తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎంఈఓ రవికుమార్, ఏపీఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ మోటార్ సైకిల్‌పై వెళ్లి పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఉదయం 8 గంటలకు పనులు ప్రారంభించే విధంగా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం పల్లెప్రకృతి వనం, నర్సరీలను, ఉన్నత పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత, ఎంఈఓ రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సూర్యాపేట, మార్చి 5: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి బారినపడి జీవితాలు కోల్పోవద్దని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని మీటింగ్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశం, సమాజాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సమాజాన్ని కాపాడే వృత్తిలో ఉన్నందున వైద్య విద్యార్థులు మాదక ద్రవ్యాల నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అందరం కలిసి సూర్యాపేటను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. జిల్లా సంక్షేమాధికారి నరసింహారావు, జిల్లా వైద్యాధికారి కోటాచలం, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయలత, సూపరింటెండెంట్ సత్యనారాయణ, సీఐ రామకృష్ణ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

● ఆర్డీఓ సూర్యనారాయణ

ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల, మార్చి 5: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇండ్లను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అనంతరం మునగాల రెవెన్యూ పరిధిలోని బరాఖత్‌గూడెం నుంచి కృష్ణానగర్ వెళ్లే దారిలో ఆర్9 లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ప్రాథమిక సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ రామారావు, సర్వేయర్ సరిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'మైనింగ్ పనులను నిలిపి వేయాలి'

తిరుమలగిరి, మార్చి 5: మండల పరిధిలోని తొండ గ్రామంలో మైనింగ్ పనులను నిలిపి వేయాలని గ్రామానికి చెందిన అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తొండ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామసభ నిర్వహించకుండానే ప్రైవేట్ కంపెనీకి మైనింగ్ అనుమతులు ఇచ్చారని తెలిపారు. తక్షణమే అనుమతులను రద్దు చేయాలని అధికారులను కోరారు.

'విద్యార్థులకు ఆట వస్తువులు అందించడం అభినందనీయం'

సూర్యాపేట టౌన్, మార్చి 5: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అందించడం అభినందనీయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు, రాయినిగూడెం మాజీ సర్పంచ్ మల్లు లక్ష్మి, మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాయినిగూడెంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి మెమోరియల్ పాఠశాలకు మేకనబోయిన సందీప్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు మేకనబోయిన శేఖర్, సైదమ్మల సహకారంతో రూ.1.20 లక్షలతో అందజేసిన ఆట వస్తువులను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం యాకయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, విద్యా కమిటీ చైర్‌పర్సన్ ఎల్గూరి వినోద పాల్గొన్నారు.

'మహిళలపై దాడులను అరికట్టాలి'

నేరేడుచర్ల: సమావేశంలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి

నేరేడుచర్ల, మార్చి 5: మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సత్యవతి, ఆశ, పద్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీ, లైంగిక దాడులను నియంత్రించాలి..

మహిళల శ్రమ దోపిడీ, లైంగిక దాడులను అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి శిరోమణి డిమాండ్ చేశారు. మండల కేంద్రం నేరేడుచర్లలో బుధవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రేణుక, పద్మ, లక్ష్మి, రేష్మ, పావని, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను కఠినతరం చేయాలని పీఓడబ్ల్యూ గడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షురాలు చిటికెల పద్మ డిమాండ్ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన పీఓడబ్ల్యూ సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కల్యాణి, ఇటుకల సుజాత, చిటికెల వరలక్ష్మి, నందిపాటి భూలక్ష్మి, పల్లె పంగు జ్యోతి, సుశీల, లింగమ్మ, ధనమ్మ, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

చిలుకూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా చిలుకూరులోని సీపీఐ భవన్‌లో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రెమిడాల జయసుధ, సాతులూరి అలివేలు, మహబూబి బేగం, దొడ్డ పార్వతమ్మ పాల్గొన్నారు.

పెద్దగట్టు హుండీ లెక్కింపు

చివ్వెంల, మార్చి 5: పెద్దగట్టు లింగమంతుల స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఫిబ్రవరి 16 నుంచి 20వ తేదీ వరకు జాతర జరుగగా.. అనంతరం 21వ తేదీ నుంచి మార్చి 5 వరకు మొత్తం రూ.5.24 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోలెబోయిన నర్సయ్యయాదవ్, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.భాస్కర్, ఈఓ కుశలయ్య, సుమతి, ధర్మకర్తలు సైదులు, లింగస్వామి, చిన్న మల్లయ్య, సైదమ్మ, నగేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నేరేడుచర్ల, మార్చి 5: మండలంలోని జానల్‌దిన్నె గ్రామానికి చెందిన చిట్యాల మంగయ్య అనే వ్యక్తి రెండు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడి మంచానికి పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున చొరవతో కేఎన్ ఇంటర్నెట్ డిజిటల్ సేవా నిర్వాహకుడు బాణోతు వెంకటేశ్వర్లు బుధవారం రూ. 5 వేల నగదు, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను వితరణ చేశారు. కార్యక్రమంలో రాపోలు నవీన్‌కుమార్, బచ్చలకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం..

హుజూర్‌నగర్: పట్టణ పరిధిలోని గోవిందాపురంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి ఇట్టిమల్ల బెంజిమెన్, తిరుపమ్మ దంపతులు బుధవారం రూ.10,166 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి'

కోదాడ రూరల్, మార్చి 5: కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 8, 9 తేదీల్లో 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న సీనియర్ కబడ్డీ క్రీడాకారులకు నిర్వహించనున్న పోటీలను విజయవంతం చేయాలని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం పాఠశాల క్రీడా మైదానంలో పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఎస్‌కే.బాగ్దాద్, ఖాజాగౌడ్, చెరుకు అశోక్, విష్ణువర్ధన్‌రావు, సురేశ్ కర్ల కాంతారావు, జయరాజు, హరీశ్, రూబీ, పెయింటర్ జానీ, పి.భాస్కర్, వెంకటయ్య, సాయి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆక్సిజన్ యంత్రం వితరణ

కోదాడ రూరల్, మార్చి 5: మండల పరిధిలోని నల్లబండగూడెం ఆరోగ్య కేంద్రానికి మిడ్ వెస్ట్ గ్రానైట్స్ లిమిటెడ్ యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ వితరణ చేశారు. కార్యక్రమంలో మిడ్ వెస్ట్ లిమిటెడ్ జీఎం ఎ.శ్రీనివాస్, హెచ్ఆర్ తరుణ్, అకౌంటెంట్ జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

కోదాడ రూరల్, మార్చి 5: కోదాడ బాలుర ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కవలల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యుడు నోముల శరత్, మండల విద్యాధికారి ఎండీ. సలీంషరీఫ్, ఇన్‌చార్జి హెచ్ఎం డి.మార్కండేయులు, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, వి.మీనాక్షి, ఈ.శ్రీనివాసరెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

7న క్రీడా పోటీలు

సూర్యాపేట అర్బన్, మార్చి 5: ఎస్వీ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, షటిల్, బాడ్మింటన్, రన్నింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. గతంలో ప్రకటించిన విధంగా పోటీలు రెండు రోజులు కాకుండా ఒకేరోజు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

రఘు కుటుంబానికి అండగా ఉంటా

● కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

రఘు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్, మార్చి 5: ఇటీవల మృతిచెందిన ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు కుటుంబానికి అండగా ఉంటానని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం కోదాడలో రఘు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రఘు భార్య మౌనికను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.నయీం, మాజీ కౌన్సిలర్ లలిత, నాయకులు బచ్చలకూరి నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

గరిడేపల్లి, మార్చి 5: మండలంలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరంరెడ్డి అంజిరెడ్డి తండ్రి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి సోదరుడు వీరారెడ్డి ఇటీవల మృతిచెందారు. బుధవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు పరెడ్డిగూడెం గ్రామంలో వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కేఎల్ ఎన్.రెడ్డి, హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నగేశ్ రాథోడ్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణా రెడ్డి, నాయకులు జగన్‌నాయక్ పాల్గొన్నారు.

దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలి

● ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

సెమినార్‌లో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

చివ్వెంల, మార్చి 5:శ్రమ దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'గౌరవంగా జీవించడం మా హక్కు' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన న